పొగాకు రైతులకు ఎరువుల పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర - గోపాలపురం : పంటలపై అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండించాలని టొబాకో బోర్డు రీజినల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య తెలిపారు. మంగళవారం స్థానిక బోర్డు వేలం కేంద్రంలో ఎరువుల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆదిశేషయ్య మాట్లాడుతూ గత ఏడాది పలికిన గిట్టుబాటు ధరను దృష్టిలో పెట్టుకొని అదనపు పంట పండించవద్దని కోరారు. ట్రేలలో మొక్కలను మాత్రమే నాటేందుకు ఉపయోగించాలని కోరారు. పొగాకు నాట్లు ప్రారంభం నుండి రెలుపు దశ వరకు శాస్త్రజ్ఞుల, టొబాకో బోర్డు అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులు వాడాలని కేతపలికారు. ఈ కార్యక్రమంలో వెలం కేంద్ర నిర్వహణ అధికారి అమల్ డి సామ్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ పి.హేమస్మిత, కాఫ్ కమిటీ అధ్యక్షుడు పరిమి జగదీష్,మరియు పిన్నమనేని మధు, ఇల్లురి రాంబాబు,కొడవటి వెంకటేశ్వర, హరిశ్రీమన్నారాయణ, రైతులు పాల్గొన్నారు.

గ్రామ సేవలో మండపం యువత

విశాలాంధ్ర - శంఖవరం : గ్రామ సేవలో మేము సైతం అంటూ మండపం గ్రామ యువత ఆదివారం, సోమవారం, మంగళవారం వరుసగా మూడో రోజు మండపం గ్రామం నుండి పదహారవ నంబర్ జాతీయ రహదారి వద్ద పోలవరం కాలువ వరకు రోడ్డు కిరువైపులా మూసి ఉన్న తుప్పలను జేసీబి సహాయంతో యువకులు స్వచ్ఛందంగా తొలగించారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా స్వచ్ఛందంగా వాట్సాప్ గ్రూపుల ద్వారా విరాళాలను సేకరించుకుని మూడు రోజులపాటు జేసీబీ సహాయంతో యువకులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి తుప్పలు తొలగించారు. ఈ రహదారి మీదుగా నిత్యం వేలాది వాహనాలు మండపం గ్రామం మీదుగా మండల కేంద్రమైన శంఖవరం ఏజెన్సీ ప్రాంతమైన పెద్ద మల్లాపురం వరకు తిరుగుతూ ఉంటాయి. యువత తుప్పలు తొలగించే కార్యక్రమాలను చేపట్టినందుకు పలువురు వాహన చోదకులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

పారదర్శకంగా ఇంటి పన్నుల వసూలు

విశాలాంధ్ర - బిక్కవోలు :పారదర్శకంగా ఇంటి పన్నులు వసూలు చేయడం కోసం ప్రభుత్వం డిజిటల్ విధానాన్ని ప్రవేశపెట్టిందని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆన్ లైన్ ద్వారా పంచాయతీ పన్నులు వసూలు చేయడం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలోని -రూ. 24,99,321 వసూలు చేయవలసి ఉందన్నారు. ఈ మొత్తం ఆన్ లైన్ ద్వారా ఈ చెల్లింపు చేస్తున్నామని తెలిపారు. దీనిలో తొలిరోజు రూ. 4,339 వసూలు చేశామన్నారు. గ్రామంలోని ప్రజలు అందరూ ఆన్ లైన్ ద్వారా నగదురహిత చెల్లింపు చేయాలని కోరారు. ఈ చెల్లింపు విధానం వల్ల ఎటువంటి అవినీతి జరిగే అవకాశంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోస్సిపూడి పంచాయతీ కార్యదర్శి అచ్చియ్య చౌదరి,పంచాయతీ గుమాస్తా ఎం.సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది సూరిశెట్టి సురేష్, సిహెచ్ రాధ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టీడీపీ నిరసన దీక్షలు

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా జగ్గంపేటలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రు అధ్వర్యంలో గత 29 రోజులుగా జగ్గంపేట నియోజకవర్గంలో నిరసనలు కొనసాగుతున్నాయి. మంగళవారం జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు చెందిన టిడిపి నాయకులు దీక్షలు చేశారు. దీక్షలు చేపట్టిన వారికి నెహ్రూ నల్ల కండువాలు వేసి దీక్షల్లో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా నెహ్రు మాట్లాడుతూ సీఎం జగన్ చంద్రబాబుపై కక్ష సాధించేందుకు అన్యాయంగా అరెస్ట్ చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ఇంద్రకుమార్ అభినందనీయులు

విశాలాంధ్ర-కొవ్వూరు : ఒకవైపు రొయ్యల మేతకు సంబంధించిన కర్మాగారాలను నిర్మిస్తూ యువతకు ఉపాధి చూపించడమే కాక పలు సేవా కార్యక్రమాలను ముఖ్యంగా వేములూరు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న అవంతి ఫీడ్స్ అధినేత అల్లూరి ఇంద్ర కుమార్ కు ఆంధ్ర యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇవ్వటం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్, ప్రముఖ సినీ నిర్మాత మరపట్ల కళాధర చక్రవర్తి అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ అల్లూరి ఇంద్ర కుమార్ ను గౌరవ్ డాక్టరేట్ తో సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టరేట్ను అందుకున్నారు. కళాధర్ చక్రవర్తి ఇంద్ర కుమార్‌ను కలిసి బొకేతో అభినందనలు తెలిపారు.

నేడు జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్ళపూడి మండల స్థాయి జె.కె.సి పేరుతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 11 వ తేదీన రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తాళ్ళపూడి ఎంపీడీఓ రమణ, తహసీల్దార్ రాధిక ఓ ప్రకటనలో తెలిపారు. బల్లిపాడు కాకర్ల రామయ్య కల్యాణ మండపంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మాధవిలత హాజరవుతారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు అర్జీల రూపం లో ఇవ్వచ్చని, ఈ కార్యక్రమం ఉదయం నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందన్నారు.

13న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు గాను చేపడుతున్న మినీ జాబ్ మేళాలో భాగంగా, తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని బొమ్మూరులో ఎ ఈ నెల 13వ తేదీన "మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. కొండల రావు తెలిపారు. మరిన్ని వివరాలకు 9133912947, 9676052454 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కూనవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఖరీదైన వైద్యం చేయించుకోలేని ప్రతీ పేదవారికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని వైసీపీ నాయకులు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించి దీర్ఘకాలిక రోగులకు అందుతున్న వైద్యంపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి ఎంతో డబ్బు ఖర్చుచేసి ఇంటి ముందుకే వైద్యం ఉచితంగా ప్రతీ వారికి అందేలా జగనన్న సురక్ష పథకాన్ని చేపట్టారని, దీన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకపల్లి ఈశ్వరీ సత్యనారాయణ, జెడ్పీటీసీ గెద్దం సంపదరావు, ఎంపిటిసి కాట్రు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు సామర్లకోటకు సీఎం రాక

ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - సామర్లకోట : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకానికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గృహ నిర్మాణాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమానికి ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోమర్లకోటకు రానున్నారని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. సామర్లకోట ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ దవులూరి దొరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, ముఖ్యమంత్రి భద్రత సిబ్బంది, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత పెద్దాపురం-జీ.రాగంపేట రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సామర్లకోట పర్యటనకు సంబంధించి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి మొబిలైజేషన్ ఉన్న నేపథ్యంలో ప్రధానంగా ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం, కాకినాడ ప్రాంతాల నుంచి ఎక్కువమంది ప్రజలు వచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పెద్దాపురం నియోజకవర్గానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు పెద్దాపురం నియోజక వర్గం ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్, ఎఆర్ ఎస్పీ బి సత్యనారాయణ, అదనపు ఎస్పీ పి. శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్‌వీవీ సత్యనారాయణ, జే సీతారామారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైల్లో జనరల్ బోగీలు పెంచాలి

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : దేశవ్యాప్తంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న రైల్వే శాఖ సామాన్యునికి అందుబాటులో ఉండక పోవడం దారుణమని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కరోన కారణంగా ప్యాసింజరు రైళ్లు నిలిపివేశారని అనంతరం పునః ప్రారంభం కావడం లేదని తెలిపారు. కేవలం ఎక్స్‌ప్రెస్ రైలు తిరగడంతో ఎక్కువ రిజర్వేషన్ బోగీలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పరిపాలనలో రైల్వేను అభివృద్ధి చేసింది లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వీటిపై పార్లమెంట్లో చర్చించి సామాన్యునికి అందుబాటులో ఉండే విధంగా రైల్వే జనరల్ బోగీలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసందర్భం గా రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ మేనేజరుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్యాసింజరు రైళ్లు పున:ప్రారంభించాలని, వందే భారత రైల్వే టికెట్లు ధరలు తగ్గించాలని, రైల్వే శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాలు విరమించుకోవాలని, రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎస్. వెంకట్, కె. సాయి, సిహెచ్ పవన్, టి. లోకేష్, ఎం.సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో ఎన్ఆర్ఈజిఎస్ గ్రామసభ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని సీతానగరం గ్రామంలో మంగళవారం సర్పంచ్ ముత్యాలు ముఖ్య అతిథిగా ఏపిఓ నాగ శేష వేణి ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ శేష వేణి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ 2024-25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాల్సిన పనులపై ప్రణాళిక సిద్ధం పై చర్చించినట్టు తెలిపారు. రైతులకు ఉపయోగకరమైన పంట కాలువలు, బొదుల పూడిక తీత పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుజాత, టి ఏ శంకరయ్య, ఎఫ్ ఏ కృష్ణా వేణి, సచివాలయం సిబ్బంది, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

ఈ క్రాప్‌లో మండలం ప్రథమ స్థానం

విశాలాంధ్ర - సీతానగరం: ఈ క్రాప్ నమోదు చేయడంలో సీతానగరం మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని మండల వ్యవసాయ అధికారి కే సూర్య రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సూర్య రమేష్ విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 100% ఈ కేవైసీ, ఈ క్రాపింగ్ పూర్తిచేసి చేసి అర్ బి కె లు ఉత్తమ సేవలను రైతులకు అందిస్తున్నారు అని అన్నారు. అలాగే ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువులను కియోస్క ద్వారా అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఒక పక్క ఈ క్రాప్ మరోపక్క ఈ కె వై సి చేస్తూ రైతు భరోసా సిబ్బంది పని భారంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఉత్తమ సేవలను అందిస్తున్నారు అని అన్నారు. చినకొండేపూడి గ్రామంలో ఒక వి ఏ ఏ మాత్రమే అందుబాటులో ఉండడం వలన అర్ బి కె ఒకటి నుండి సేవలను అందించనున్నట్టు తెలిపారు.

భూపయ్య అగ్రహారంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం పట్టణం భూపయ్య అగ్రహారం డాక్టర్ వైయస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, సంసాని బుల్లినాని, చెల్లుబోయిన శ్రీను, రుద్రరాజు నానిరాజు, కొల్లాటి దుర్గాబాయ్, గొవ్వాల రాజేష్, నాగారపు వెంకటేశ్వరరావు, చిత్రపు రామకృష్ణ, కుడుపూడి భరత్ భూషణ్, కమీషనర్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అందిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు ప్రజలకు నిర్వహించి, సంబంధిత వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బొబ్బర శివకుమార్, పోకల సుబ్బారావు, ములంపాక సురేష్ బాబు, ఎంపీడీవో వెంకటరామన్, తహసీల్దార్ కేవివి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కట్టుంగలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రం కట్టుంగ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపిడిఓ నాతి బుజ్జి, డాక్టర్ సునీత ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కరుటూరి బ్రహ్మాజీ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బోణం సాయిబాబా, ఆప్కాస్ డైరక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాస రాజు, యంపిటిసి సభ్యురాలు కేతా వరలక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. డాక్టర్లు రామ సౌజన్య, మగ్బూల్, దుర్గా భవాని, సౌమ్య, ఫాతిమా వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో భాగంగా ఉచితంగా ఈసీజీ, 11 రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, 186 రకాల మందులను పంపిణీ చేసారు. పది మందికి కళ్లజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బోణం సాయిబాబా ఈఓఆర్డీ డి. శ్రీనివాసరావు, ఏఓ టివి సురేంద్ర రెడ్డి, ఎంఈఓ వర ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు రెండు రోజులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర - ఆలమూరు : పెంచిన వెల్ఫేర్ స్టాంప్ డ్యూటీ తక్షణం తగ్గించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రెండు రోజులు పాటు విధులు బహిష్కరణ చేపట్టారు. రాష్ట్ర న్యాయవాదుల సంఘం పిలుపులో భాగంగా ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సలాది వీర వెంకట సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళ, బుధవారం విధులు బహిష్కరణ చేపట్టారు. పెంచిన వెల్ఫేర్ స్టాంప్ డ్యూటీ తక్షణం తగ్గించాలని అలాగే న్యాయవాదులకు అందించే నష్టపరిహారం రూ. 4 లక్షల నుంచి 25 లక్షలకు పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలమూరు బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సలాది సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు ఎస్. సత్యనారాయణ, కార్యదర్శి ఎం.మహేశ్వర రావు, కోశాధికారి రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీ ప్రసన్నతో పాటు న్యాయవాదులు కె సునీల్, ఏ అబ్బుల నాయుడు, గుణ్ణం సత్యనారాయణ, వేమగిరి నరసింహమూర్తి, బి మహేష్, విత్తనాల సత్యనారాయణమూర్తి, గానుగుల శేషారావు తదితరులు పాల్గొన్నారు.

తీరంలో సాగర్ కవచ్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సముద్రతీరంలో ఉగ్రవాదులు కదలికలు ఉన్నాయన్న హెచ్చరిక నేపథ్యంలో తీరప్రాంతం వెంబడి ఆపరేషన్ ఆమ్లా(సాగర్ కవచ్) పేరుతో నిఘా నిర్వహిస్తు న్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఉప్పాడ సముద్రతీరంలో ఉగ్రవాదులు సముద్ర తీరం గుండా తీరప్రాంతాల్లో చొరబడే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పిఠాపురం సీఐ శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు తన సిబ్బందితో నేమం నుండి కోనపాపేట వరకు తీరం వద్ద నిఘా పెట్టారు. ప్రతి ఏడాది ఈఆపరేషన్ ఆమ్లా (సాగర్ కవచ్) పేరుతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తీర ప్రాంతాలలో గస్తీ నిర్వహిస్తారు. సముద్రంలో చేపలు వేటకు వెళ్ళే మత్యకారులకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు గానీ, మెరైన్ పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా సముద్రంలో నుండి తీరప్రాంతాల్లో అలజడి సృష్టించడానికి ఉగ్రవాదులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలలో ఈఆపరేషన్‌లో తెలుస్తుందని ఎస్ఐ తెలిపారు. ఇది రెండురోజుల పాటు తీరంలో నిర్వహిస్తామని తెలిపారు. దీని వల్ల సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ ఉండవని ఎస్ఐ పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర - నిడదవోలు : నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. నిడదవోలు మండలంలో తాడిమళ్ళలో 3.26 కోట్లతో అభివృద్ధి చేసిన పనులను శాసనసభ్యులు జి శ్రీని వాస్ నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై మాట్లాడే అర్హత ప్రతిపక్షానికి లేదన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. తాడిమళ్లలో రూ. 40.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయం-2 భవనాన్ని , రూ. 20.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, రూ. 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం-2ను, రూ. 20.55 లక్షల రూపాయల వ్యయంతో పూర్తిచేసిన గ్రావెల్ రోడ్ ను, రూ. 25.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయం-1 భవనాన్ని, రూ. 21.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం-1ను, రూ. 176.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ ను శ్రీనివాసనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బయ్యే రాధారాణి,ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జడ్పిటిసి కొయ్యే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా ఓటర్ల జాబితా రూపకల్పన

విశాలాంధ్ర - పెద్దాపురం : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపట్టే ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియ మరింత వేగవంతంగా జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సహకారాన్ని అందించాలని పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెద్దాపురం ఆర్డీవో జె సీతా రామారావు కోరారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ ఛాంబర్లో మంగళవారం ఓటర్ జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామారావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా 5 సర్వే కార్యక్రమం మరింత వేగవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా రూపకల్ప నలో 4620 చేర్పులు చేయగా 7355 మంది ఓటర్లను తొలగించినట్టు తెలిపారు. ఓటర్ల జాబితా విధానంపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పెద్దాపురం తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మేనేజర్ జ్యోతిరాణి, జెడ్పీటీసీ గవరసాని రిబాబు, (వైఎస్సార్ సీపీ), రంధి సత్యన్నారాయణ (టీడీపీ) చింతా శ్రీనివాసరావు (వైఎస్సార్ సీపీ)లతో పాటు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

ది. 21-06-2003 సం॥రం తేదీన 1) కంబాల పోలేరు, కంబాల పోలేరు గారి భార్య 2) కంబాల నాగరత్నం గార్ల వల్ల శ్రీ పిఠాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో నెం. 1762/2003రుగా రిజిస్టర్ కాబడిన దానపట్టా దస్తావేజు రీత్యా నాకు దఖలు పడినది. సదరు దానపట్టా దస్తావేజును నేను జిరాక్స్ తీయించు నిమిత్తం ది. 30-09-2023 తేదీన కోనపాపపేట గ్రామం నుంచి ఉప్పాడ మోటారు సైకిలు మీద వెళ్ళుచుండగా మార్గ మధ్యలో దస్తావేజు ఉన్న కవర్ జారిపడిపోయినది. నేను గమనించలేదు. ఎంత వెతికినను ఒరిజినల్ దస్తావేజు నెం. 1762/2003 దొరకలేదు. కావున సదరు దస్తావేజు నెం. 1762/2003 ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సులో ఇచ్చి తగిన పారితోషకం పొందగలరు.
కంబాల చిన్న యేసురత్నం. S/o. పోలేరు
కోనపాపపేట గ్రామం, యు. కొత్తపల్లి మండలం,
కాకినాడ జిల్లా. సెల్: 83320 04630

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-దేవరపల్లి : ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం కురుకూరులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలన్న ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. 14 రకాల వ్యాధులతో 105 రకాల మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి, దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, ఎంపీటీసీ కరటూరి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

హేమమాధురికి బంగారు పతకం

విశాలాంధ్ర-దేవరపల్లి : దక్షిణాఫ్రికాలో జరిగిన అంతర్జాతీయ టెన్నికాయిట్ పోటీలలో 23 విభాగంలో దేవరపల్లి గ్రామానికి చెందిన జి. హేమమాధురి టీం ఛాంపియన్షిప్ లో బంగారు పతకం సాధించింది. సింగిల్స్ డబుల్ సి విభాగంలో హేమా మాధురి రజిత పతకం సాధించింది. ఈ సందర్భంగా దేవరపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం హేమమాధురిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ క్రికెట్ లో కూడా మంచి విజయం సాధించిందని టెన్నికాయిట్లో బంగారు పతకం సాధించటం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం అని అన్నారు. 50 వేల రూపాయల నగదు బహుమతి హేమమాధురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధనరావు, జెడ్పీటీసీ పొట్టి స్వర్ణలత, మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా జగదీష్

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధిగా దేవరపల్లి మండల చిన్నాయగూడెం గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షుడు గడ జగదీష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. 2011 నుండి 2014 వరకు దేవరపల్లి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. వినాయకుడు సొసైటీ అధ్యక్షులుగా సొసైటీ అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం కోసం పెట్రోల్ బంకు ఏర్పాటు, మంచినీటి సౌకర్యం సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. 2024లో వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేస్తానన్నారు.

టీడీపీ నేతల రాజీనామా ఉపసంహరణ

విశాలాంధ్ర - అనపర్తి/రంగంపేట : ఇటీవల తలెత్తిన కొన్ని పరిణామాలతో టిడిపికి రాజీనామా చేసిన రంగంపేట మండల నాయకులు తమ రాజీనామా లను ఉపసంహరించుకున్నట్టు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ పార్టీ నాయకులంతా కూర్చుని చర్చించుకుని అనుమానాలన్నింటిని నివృత్తి చేసుకుని పార్టీ ప్రతిష్ట కోసం కలసికట్టుగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. మండల తెలుగు యువత అధ్యక్షులు యలమాటి రాంబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చతమ రాజీనామాలకు కారణం తెలుసుకుని అభిప్రాయాలకు గౌరవం, విలువ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎప్పటిలాగే పార్టీ కోసం పనిచేయడం కోసం తమ రాజీనామాలను ఉపసంహరించుకుంటున్నామని అన్నారు. రాజీనామా ఉపసహరించుకున్న వారిలో టిడిపి సీనియర్ నేత గారపాటి రాంబాబు, ఉండవల్లి ప్రసాద్, కంటిపూడి ఈశ్వర్, సురేష్ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

ఎంపీ భరత్‌రామ్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి, జన్మభూమి, గౌతమి(డౌన్) ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇప్పించాలని ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు వినతి పత్రం అందజేసి నట్లు రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, అనపర్తి రైల్వే పాసింజర్స్ అసోసియేషన్ కార్యదర్శి సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) తెలిపారు.మంగళవారం రాంబాబు మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గ కేంద్రం అనపర్తిలో మరికొన్ని ఎక్స్ప్రెస్ రైళ్లతో పాటు అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ మొదటి ఫేజ్ లో అనపర్తి రైల్వే స్టేషన్ చేర్చాలని ఎంపీ భరత్ రామ్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి (బుల్లి తమ్ము), సత్తి శ్రీనివాసరెడ్డి (ప్రభ శ్రీను), ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), పంతం రమణ కుమార్, నల్లమిల్లి ఆదిరెడ్డి, సాయి ప్రకాష్, ఎం దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఇటికాయలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-గోకవరం : గోకవరం మండలం ఇటికాయలపల్లిలో "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమం నిర్వహించారు. 519 మంది సేవలు వినియోగించు కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ.ఓ.పి. ఆర్.డి.రాజేశ్వరరావు సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.పి.సుంకర శ్రీవల్లివీరబాబు, జెడ్.పి.టి.సి. దాసరిశ్రీరంగరమేష్, జోనల్ ఎస్సీ, ఎస్టీ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, పంచాయతీ సెక్రటరీ జి.గనిరాజు, ఎంపిటిసి గల్లా కృష్ణ, కండేపల్లి రాంబాబు, గాదెలపాలెం సర్పంచ్ కమ్మిల అచ్చిబాబు, తన్తికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు,వార్డ్ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లిపూడి ట్రస్ట్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-చాగల్లు : సోమవారం మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చాగల్లు గ్రామంలో గత రాత్రి చనిపోయిన మహిళ సమాధి కార్యక్రమాలకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5000 గ్రామ ఉప సర్పంచ్ మోకా రాజు చేతుల మీదుగా ఆ కుటుంబానికి ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెద్దం సురేష్, బొలిపో రమేష్, గెల్లా చంద్రరావు, కేతా కాంతారావు, ఎం.జోషి తిమోతి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు టోకరా

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు రూ. 21 కోట్ల టోకరా చేయడంతో మంగళవారం కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ మేనేజర్ హుస్సేన్, భార్య మాజీ డైరెక్టర్ అంజుమ్ సుల్తానాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 356 ఖాతాదారుల 21 కోట్ల 58 లక్షల రూపాయలు మాయం చేశారన్నారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మండలంలోని స్వర్ణవారిగూడెం సచివాలయ పరిధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు రైతు భరోసా కేంద్రం ప్రారంభించి సీసీ రోడ్లకు శంకు స్థాపన చేశారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు జలకళ మోటార్లను పంపిణీ చేశారు. అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికలలో మళ్లీ వైసీపీ ప్రభుత్వానికి అధికారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొరస పోచమ్మ, జెడ్పీటీసీ మల్లం వసంతరావు,వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు, సర్పంచ్ ఎన్ వెంకటేశ్వరరావు,మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు మొడియం వెంకటలక్ష్మి, సున్నం సురేష్ ,సీనియర్ నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, చాట్రాతి భవాని శేఖర్, కొఠారి వీర రాఘవులు, వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోజా విమర్శలు అర్ధరహితం

విశాలాంధ్ర -భీమవరం: చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రపంచానికంతటికి తెలుసని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు, ఏపీ మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భీమవరంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్ష శిబిరాన్ని మంగళవారం రాజ్యలక్ష్మి సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా రోజా ఏమి అభివృద్ధి చేశారని టిటిడి సిగ్గులేని రాజకీయాలకు నిదర్శనమన్నారు. ది కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమాబేగం, జిల్లా కార్యదర్శి ఉప్పలపాటి లక్ష్మి, వీరవాసరం మండలం మహిళా అధ్యక్షురాలు రొంగల కృష్ణవేణి, భీమవరం పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎండి షబీనా, కార్యదర్శి గంధం రాధ, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : బయ్యన్నగూడెం గ్రామంలో రామకోనేరు వద్ద వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ ఆలయం వద్ద శంకుస్థాప మహోత్సవ ఆహ్వాన పత్రికను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, ఆవిష్కరించారు. నూతన ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ సీఎం చంద్రబాబు నాయుడు త్వరగా రిమాండ్ నుండి విడుదల కోరుతూ టిడిపి శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వదాలి శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి దేవస్థానంలో మాజీ ఎంపీపీ వీరమల్లు నరసింహారావు , మాజీ పిఏసీఎస్ అధ్యక్షులు వీరమల్లు వెంకట సత్యనారాయణ టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు సీఎం గా చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి 74 సంవత్సరాల వయసులో ఉన్న చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టడం ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తిని రాజకీయ కక్షతో ఈ పని చేసిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి వినోద్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి చలసాని జగన్మోహన్రావు, పోసిన పాండురంగారావు, కొత్తూరు విఠల్, బొంగు రవికుమార్, పంతగాని సురేష్, గురువు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ యువ నాయకులు కొడాలి వినోద్ ఆధ్వర్యంలో మసీద్ , చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా ఆంగ్ల రచయిత నారాయణ్ జయంతి

విశాలాంధ్ర - గణపవరం: విఖ్యాత ఆంగ్ల రచయిత ఆర్ కె నారాయణ్ భారతీయ ఆంగ్ల సాహిత్యానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన నారాయణ్ గొప్ప వ్యక్తిని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం నారాయణ్ జయంతిని కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నారాయణ్ రచనలలో "మాల్గుడి డేస్" బహుళ ప్రజాదరణ పొందిందని ప్రతి ఒక్కరూ ఈ టీవీ సీరియల్‌ను చూడాలని ఆమె కోరారు. ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ టి .అక్కిరాజు, విద్యార్థులు స్వరూప, దీపిక, ప్రతిమ, కుమారి, అంజిబాబు, నారాయణ్ గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

విశాలాంధ్ర-ఉండి: తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం ఉండి పెద్ద వంతెన సెంటర్లో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, టిడిపి ఉండి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, తెలుగు యువత నాయకులు చెన్నం శెట్టి హరి నాయుడు మాట్లాడుతూ చంద్రబాబుపై ప్రభుత్వం అక్రమ కేసులు బనా యించి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వారన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి రూత్ కళ, కిన్నెర వెంకన్న, గురువుబెల్లి సత్యనారాయణ, కాగిత బుజ్జి, గంధం బుజ్జి, గురుగు బెల్లి బాబురావు, కొత్త కోట నాని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర-ఆకివీడు : మండలంలోని దుంపగడప హెల్త్ సెంటర్‌ను మంగళవారం నేషనల్ క్వాలిటీ ఏసురెన్స్ స్టాండర్డ్స్ నేషనల్ కమిటీ సభ్యులు డి ప్రదీప్ కుమార్ చౌదరి, డాక్టర్ రామన్ స్వాతి వామన్ లు హెల్త్ సెంటర్ కు విచ్చేశారు . ఈ సందర్భంగా వారు హెల్త్ సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి హెల్త్ సెంటర్లో పరిసర ప్రాంతాలను పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు . ఈ సందర్భంగా పెదకాపవరం పీ.హెచ్.సి వైద్యులు డాక్టర్ మెహర్ నుషా బేగం మాట్లాడుతూ ఈ పరిశీలన వలన మన పరిధిలోని హెల్త్ సెంటర్లు నేషనల్ క్వాలిటీ ఏసురెన్స్ స్టాండర్డ్స్ కు ఎంపిక అయితే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరై మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ స్థల చింతలపాటి సీతారామరాజు తో పాటు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ మాయల మరాఠీ

విశాలాంధ్ర-ఏలూరు: తాను లండన్‌లో ఉన్నప్పుడు చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారని దొంగ మాటలు చెబుతున్న మాయల మరాఠీ జగన్ పోలీసు వ్యవస్థ ప్రభుత్వం చేతుల్లో లేదని ఒప్పుకుంటారా అని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బడేటి చంటి ప్రశ్నించారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరు చేపల తూము సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు దీక్షలు విజయవంతంగా కొనసాగినందుకు కొత్తపేట లోని అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో బడేటి చంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన జగన్ రెడ్డి ప్రతిపక్షనేత చంద్రబాబును దొంగచాటుగా అరెస్ట్ చేయించి, ఇప్పుడు వ్యంగ్యంగా మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో టీడీపీ ఏలూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, మాజీ డిప్యూటీ మేయర్లు చోడే వెంకటరత్నం, నెరుసు గంగరాజు, జూట్ మిల్ శీను,క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ఇన్‌చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్దేశించిన పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : సచివాలయ సిబ్బంది, అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన పనులు వేగవంతం చేయాలని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి టి విశ్వనాథ శ్రీనివాస్ ఆదేశించారు. ముదినేపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం గ్రామపంచాయతీలలో స్వామిత్వ సర్వే, ఇంటి పన్నులు వసూలు , జగనన్న ఆరోగ్య సురక్ష, నగదు రహిత లావాదేవీలు , జగనన్న స్వచ్ఛ సంకల్పం , పంచాయితీ పనితీరు , సిబ్బంది హాజరు తదితర అంశాలపై పరిశీలించారు.సిబ్బందికి తగు సూచనలు చేశారు.పనితీరుపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఈకార్యక్రమంలో ఈవో పిఆర్డి దూలం లక్ష్మీనారాయణ , కార్యదర్శి వై శ్యాంసుందర్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మండలం దిగమర్రు గ్రామంలో అందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొల్లు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ గుడాల గోపి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి రాబోయే కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు ఆనంద్ ప్రకాష్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి ఏడుకొండలు, పాలకొల్లు మండల కన్వీనర్ మైలాబత్తుల మైఖేల్ రాజు, సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండేటి మల్లికార్జున రావు, సొసైటీ అధ్యక్షులు రాపాక సన్ని బాబు, సచివాలయం కన్వీనర్ ఇంజేటి కొండలరాయుడు, జే సి ఎస్ కన్వీనర్ ఆర్యపల్లి రాఘవులు, చేనేత సొసైటీ అధ్యక్షులు పడమటి కోట వెంకటస్వామి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పూజలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా, తప్పుడు కేసులు పెట్టి కక్ష పూరితంగా అరెస్టు చేశారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని గురవాయిగూడెం లో వేంచేసి యున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకునే చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావూరి కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదని,త్వరలోనే ఆయన జైలు నుండి కడిగిన ముత్యంలా వచ్చి ప్రజాక్షేత్రంలో తిరుగుతారని ఆశాభావం వ్యక్తంచేశారు. నియోజకవర్గ టిడిపి నాయకులు బొమ్మాజి అనీల్ మాట్లాడుతూ 73 ఏళ్ళ వయస్సులో తమ నాయకుడు చంద్రబాబు ను హింసిస్తున్నారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి, ఎన్నో పరిశ్రమలను తీసుకు వచ్చి,ఎంతో మంది యువతకు ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు కల్పించిన వ్యక్తిని ఇలా చేయడం సరికాదన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు,కొండ్రెడ్డి కిషోర్,ఆకుమర్తి రామారావు,చిట్టిబోయిన రామలింగేశ్వరావు,బొబ్బర రాజ్ పాల్,చిర్రోజు తాతాజీ,అల్లూరి రామకృష్ణ,తూటికుంట దుర్గారావు,కోనేటి చంటి, గెడా సుబ్రహ్మణ్యం, అన్నపరెడ్డి గంగాధర్, పాకనాటి అంజిబాబు, చిలంకూరి బాబీ,కాసాని ప్రసాద్,పీసుపాటి అభిరామ్ పాల్గొన్నారు.

ఆకివీడులో భారీ చోరీ

తాళాలు వేసిన ఇంట్లో 44.5 కాసుల బంగారం, రూ 10 లక్షలు నగదు చోరీ

విశాలాంధ్ర-ఆకివీడు : ఆకివీడులో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగింది. చేపల వ్యాపారి కొల్లిపర యుగంధర్ బాబు (కె.వి.ఆర్ బాబు) ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 44 .5 కాసుల బంగారు నగలు, రూ. 10 లక్షలు నగదు దోచుకుపోయారు. ఆకివీడు లోని రైల్వే స్టేషన్ క్యాబిన్ రోడ్ కు ఎదురుగా ఉన్న జె కె రాజు వీధిలో కె.వి.ఆర్ బాబు సొంత భవనంలో నివాసం ఉంటున్నారు. పై అంతస్తులో ఆయన తల్లిదండ్రులు ఉంటున్నారు. బాబు భార్య అనిత బంధువులకు ఆపరేషన్ చేయించడంతో సోమవారం సాయంత్రం విజయవాడకు వెళ్లారు. చేపల ప్యాకింగ్ పనిలో బాబు నిమగ్నమై రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చాడు. ఇంటి తాళాలు పగలగొట్టి తలుపులు దగ్గరకు వేసి ఉండడంతో ఒక్కసారిగా అవాక్కయ్యాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి అందులోని వస్తువులు నగదు దొంగిలించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటి వెనుక భాగం నుండి దుండగులు ప్రవేశించి ఉంటారని అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ రవి ప్రకాష్, డి.ఎస్.పి శ్రీనాథ్, ఆకివీడు సీఐ కెవివిఎస్ సత్యనారాయణ, ఎస్సై బత్తిన నాగబాబు పరిశీలించారు. కేసు నమోదు చేశారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లు వచ్చి పరిశీలించాయి. తెలిసిన వారి పనే.. ఆకివీడులో రైల్వే క్యాబిన్ రోడ్లో జరిగిన చోరీ సంఘటన ఈ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. భవనం పైన అంతస్తులో బిల్డింగు యజమాని తండ్రి ఉన్నప్పటికీ క్రింది అంతస్తులో చోరీ చేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వివరాలు అన్నీ తెలిసిన వారే చేసి ఉంటారని ప్రాథమిక నిర్ధారణకు వస్తున్నారు. ఈ దశలోనే దర్యాప్తు ప్రారంభించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ప్రతి పేదవాడికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం అందుతుందని వైసీపీ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు దొంతంశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉంగుటూరు హైస్కూల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఉంగుటూరు ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఒపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదవాడికి వరమన్నారు. ఇంటి వద్దకే వైద్యం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కోరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందాలనే వైసీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. మండల ప్రత్యేక అధికారి రమణ, తహసీల్దార్ ఏవి రమణారావు, గ్రామ సర్పంచ్ బందారు సింధు, ఈవోపీఆర్డి షేక్ సంసిద్దిన్, గ్రామ కార్యదర్శి కె.వి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత వైద్యులు వర్మ, శ్రావణ రెడ్డి వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

గ్రామ సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి : ప్రజల వద్దకు స్వచ్ఛమైన పరిపాలన అందించటం కోసమే గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట స్పష్టం చేశారు. దేవరపల్లి మండలం కురుకూరులో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్కు ఆయన ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన వికేంద్రీకరించడం కోసమే గ్రామంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకున్నారని అన్నారు.రూ. 40 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయం, రూ. 20 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, రూ. 18 లక్షల వ్యయంతో హెల్త్ సెంటర్కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధనరావు, సర్పంచ్ కొయ్యలమూడి అనంతలక్ష్మి, ఎంపీటీసీ కరుటూరి నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-గోకవరం : గోకవరం మండలం కృష్ణుని పాలెం పరిశుద్ధ దేవాలయంలో చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని ఆయన సత్య శీలుడుగా బయటికి రావాలని కోరుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దైవ ప్రసంగకులు జుహాని హలోనెన్, ప్రశాంత్ కుమార్(కన్నబాబు) ప్రభు ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థన నిర్వ హించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఆదేశాల మేనకు సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అందులో భాగంగా కృష్ణుని పాలెం పరిశుద్ధ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, అడపా భరత్ కుమార్, పాలూరి బోసు బాబు, ఉంగరాల రాము, అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ మసీదులో ప్రార్ధనలు

విశాలాంధ్ర - అమలాపురం : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని అమలాపురం మొల్ల ముస్తఫా మస్జిద్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు అయితా బత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, పెచ్చేట్టి చంద్రమౌళి, పెచ్చేట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరావు, సయ్యపరాజు సత్తిబాబు రాజు, తిక్కిరెడ్డి నేతాజీ, పోలమూరి ధర్మపాల్, బత్తుల ప్రసాద్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు, ఇమామ్ తదితరులు ప్రార్థనలు చేశారు.

చంద్రబాబు విడుదల కోరుతూ ప్రార్థనలు

విశాలాంధ్ర - అయినవిల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదల కావాలని కోరుతూ అయినవిల్లిలంక బ్రదర్న్ చర్చిలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసేందుకు పరిపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని ప్రార్థనలు జరిపించారు. వస్కా శ్యామ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు,నేదునూరి వీర్రాజు, కళ్ళేపల్లి వెంకట సుబ్బరాజు, సయ్యపరాజు సత్తిబాబురాజు, బడుగు భాస్కర జోగేష్, మోర్త సత్తిబాబు, ముత్తాబత్తుల యేసు, కోడూరి చిన్న, చిల్లే గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు చదువుచున్న మేనేజ్మెంట్ విద్యార్థులు తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కానవరం గ్రామంలో వైభవ్ ఇండస్ట్రీస్, ఆంధ్రా గోలీ సోడా పరిశ్రమను సందర్శించినట్లు ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డా ఎన్ సుగుణారెడ్డి తెలియజేసారు. విద్యార్థులు అందరూ ఈ క్షేత్ర పరిశీలనను సంతృప్తి కరంగా ముగించి తద్వారా పొందిన జ్ఞానాన్ని భవిష్యత్‌లో వ్యాపార పారిశ్రామిక రంగాలలో అన్వయించుకొని ఉజ్జ్వల మైన ప్రగతికి బాటలు వేసుకోవాలని ఆమె అన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర - రావులపాలెం : సర్వ మతాలు న్యాయానికి రక్షణగా నిలుస్తాయని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యకులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల కొరకు రావులపాలెం పార్టీ ఆఫీస్ నుంచి పాదయాత్రగా మారుతీ నగర్‌లో వున్న శ్రీ అభయాంజనేయ స్వామివారిని, మార్కెట్‌లో గల సిద్ధి వినాయక స్వామివారిని, శ్రీనివాస్ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామివార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లిటిల్ ఫ్లాక్ లూదరన్ చర్చిలో ఫాదర్ సిఆర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కొత్తపేట రోడ్‌లో గల మసీద్‌లో నమాజ్ చేసి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల టీడీపీ నాయకులతో కలసి రాష్ట్రకార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

టీడీపీ రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - పి గన్నవరం : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పి గన్నవరంలో తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ సాధికార కమిటీ నాయకులు మంగళవారం రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సహా సమన్వయకర్త నామన రాంబాబు పాల్గొని మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు అయినప్పటి నుండి 30 రోజులపాటు పి గన్నవరంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహిస్తున్నామని అన్నారు. బుధవారం నుండి పి గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిస్తే ఆపరేషన్ థియేటర్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర కథనానికి స్పందించిన చిన్నం రామకోటయ్య

విశాలాంధ్ర - చాట్రాయి : మూడేళ్లుగా మూసేసిన ఆపరేషన్ థియేటర్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం అవస్థలుఅనే శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించిన కథనానికి నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య స్పందించారు. రామకోటయ్య చాట్రాయి తహసీల్దారు విశ్వనాథరావుకు లిఖితపూర్వకమైన వినతిపత్రాన్ని పంపించారు. చాట్రాయి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆపరేషన్ థియేటర్ గడచిన మూడు సంవత్సరాలుగా మరమ్మతులు వలన ఆపరేషన్ నిలిపివేశారనే వార్త కథనాన్ని తాను పత్రికలో చూసానని మీరు అనుమతిస్తే తన వ్యక్తిగత నిధుల నుండి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన కోరారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్‌లో అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ ఆధ్వర్యంలో సూరంపాలెం ఆదిత్యా ఇంజనీరింగ్ కాలేజ్‌లో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ మెంటల్ హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్ డాక్టర్ వాడ్రేవు రవి ముఖ్య అతిధిగా పాల్గొని 3 వందల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ముఖ్య అతిధి డాక్టర్ వాడ్రేవు రవిని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కాకినాడ అధ్యక్షులు గోపు కాశీవిశ్వనాథ్, సెక్రటరీ అరిగెల వేంకటేశ్వరరావు బాబీ, క్లబ్ సభ్యులు పోలిశెట్టి ఈశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుగు భాష కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు కృషి

విశాలాంధ్ర - రాజానగరం : తెలుగు భాషలోని మాధుర్యం,సౌదర్యంతో పాటు కీర్తిని ప్రపంచ దేశాలకు మరోసారి చాటి చెప్పేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరిలో జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు సంబంధించి గోడపత్రికలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని రానున్న జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలను గైట్ ప్రాంగణం లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాష లోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలకి సుమారు 70 దేశాల నుండి ప్రతినిధులు హాజవుతున్నట్లు చెప్పారు. జనవరి 2వ తేదీన రాజమండ్రిలో 25 శకటాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు.చైతన్య విద్యాసంస్థలు వ్యవస్థాపకులు కెవివి.సత్యనారాయణ రాజు(చైతన్య రాజు)మాట్లాడుతూ అమ్మ భాష తెలుగు భాషా వికాసం కోసం మూడు రోజులపాటు తమ కళాశాల ప్రాంగణంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాసభల సమన్వయకర్త ప్రిన్సిపాల్ శర్మ, కేశిరాజు రాంప్రసాద్, బాబుశ్రీ,అద్దాల వాసుదేవరావు,తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించేవరకు పోరాటం

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదులో మత గురువు సంషుల్ హక్, ముస్లిం పెద్దలు ఖయ్యూమ్ భాషా, కాలేషా, బాషా, ఫకీర్ సాహెబ్ తదితరుల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు చంద్రబాబు నాయుడు అక్రమ కేసు నుండి త్వరితగతిని విడుదల అవ్వాలని అల్లాను కోరుతూ జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతుల నెహ్రూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు సత్య శీలుడుగా భగవత్ సంకల్పంతో బయటికి రావాలని సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నామని, ఈ రోజు ఉదయం కృష్ణునిపాలెం పరిశుద్ధ ఆలయంలో ప్రభు ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. కిర్లంపూడి మసీదులో అల్లాను ప్రార్థించి అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం తాళ్లూరు జీయ్యన్న స్వామి మఠంలో వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహిస్తామని తెలిపారు. నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపి. ఇంటికి పంపే వరకు పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, తూము కుమార్, కుర్ల చినబాబు, వీరంరెడ్డి కాశీబాబు, జగపతినగరం సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, గుడాల రాంబాబు, బస్వా వీరబాబు, కొత్త కొండబాబు, బొదిరెడ్ల సుబ్బారావు, అనుకుల శ్రీకాంత్ గండే కాశి, బొడ్డేటి సుమన్, కుంచె తాతాజీ, మదిరెడ్డి సూరిబాబు, బుద్ధ జగత్, తూము కళ్యాణ్, దిడ్డి చిట్టి, కట్టు నాని, బర్రే బుల్లప్పి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులచే ఫ్రీడమ్ రన్

విశాలాంధ్ర - అన్నవరం : స్థానిక సత్యదేవా డిగ్రీ కళాశాల వద్ద ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా స్వచ్ఛభారత్ ఫ్రీడం రన్ 4.0 నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రామ్మోహన రావు ఎన్ఎస్ఎస్ జండా ఊపి ప్రారంభించారు. సత్య దేవా డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమై అన్నవరం పాత బస్టాండ్ వరకు కొనసాగింది. విద్యార్థులందరూ మానవహారంగా ఏర్పడి ఫిట్ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్వి రమణ, జి సూరిబాబుల పర్యవేక్షణలో నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం ధర్మవరం సచివాలయం 1 హెల్త్ క్లినిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ బి సుశీల అబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యం సేవలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు రకాల పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగులు పంపిణీ చేశారు. సుమారు 464 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి పిహెచ్సి వైద్యాధికారిలు ఆర్ఆర్ పవన్ కుమార్, వై గీత సుధా, శివ కుమార్, స్పెషలిస్ట్ వైద్యులు నిస్సి, విక్రమ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావు, ఎంపీపీ జీకే సుధాకర్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్, సొసైటీ చైర్మన్ చక్కపల్లి సత్తిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేర్ కృష్ణ, ఎంపీటీసీ జువ్వల సుజాత బాబులు, లోండ బాబు, పిన్నిశెట్టి పకాష్, మాజీ సొసైటీ చైర్మన్ జువ్వల చినబాబు, అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - ఉంగ్రాజవరం: మండలంలోని పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సక్సేనా రాజు మంగళవారం తెలిపారు. హస్తాలు, బేసిన్లు, దబారాలు, కడాయి, కురిపి వంటి ప్రభుత్వం అందజేసిన ఆరు రకాల వంట సామాగ్రి ని మండలంలోని 40 పాఠశాలలకు పంపిణీ చేసినట్టు ఆయన చెప్పారు. మిడ్ డే మీల్ కార్మికులకు వంట చేసేందుకు పంపిణీ చేసిన పాత సామగ్రి తో పాటు అదనంగా కొత్తవాటిని అందజేసినట్లు ఆయన తెలిపారు.